సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

మరుగుదొడ్డి లేని పాఠశాల ఉండొద్దు

- నిర్మించాల్సిన వాటిపై నివేదికలు అందించాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, మే 20: జిల్లాలో మరుగుదొడ్డి లేని పాఠశాల ఉండొద్దని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, మైనర్ మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై విద్య, పంచాయతీరాజ్, డీఆర్డీవో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 13 పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం లేనట్లు గుర్తించామని, 61 పాఠశాలల్లో మరుగొడ్లు నిర్మించాల్సి ఉందని, రెండు పాఠశాలల్లో మైనర్ మరమ్మతులు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఉపాధిహామీ పథకం ద్వారా 42 మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామని, నెల రోజుల్లో మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందో చెప్పాలని డీఈవోను అడుగగా, సమాధానం చెప్పక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోతే డీఈవో బాధ్యులు అవుతారని కలెక్టర్ అన్నారు. సమావేశంలో డీఆర్డీవో నరేశ్, డీఈవో రాంకుమార్, పీఆర్ఈఈ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలపై అధికారులతో మాట్లాడుతున్న ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలి

- సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
- ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ

ములుగు రూరల్, మే 20 : ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లించాలని ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. కలెక్టరేట్‌లో డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్‌తో కలిసి ఉపాధి పనులపై సమీక్ష చేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనిలో కూలీల సంఖ్య పెంచేలా చూడాలన్నారు. దినసరి వేతనం రూ. 250 కల్పించాలన్నారు. కూలీలకు ఎండ వేడి మి తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 24 నుంచి 31 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఫస్టియర్ 782 మంది, సెకండియర్‌లో 255 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. మొత్తం 8 పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటల్ అధికారిని నియమించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, సీఐ మేకల రంజిత్‌కుమార్, డీపీఆర్వో ఎండీ రఫీక్, పోస్టల్ అసిస్టెంట్ ఎండీ షారుఖ్‌సోహెల్, టీఎస్ఎన్పీడీసీఎల్, ఏఈ వెంకటరెడ్డి, ఎల్ శంకర్, ఏపీడీ వెంకటనారాయణ, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

తప్పుడు క్లెయిమ్స్‌ను సరిచేసుకోవచ్చు

భూపాలపల్లి రూరల్, మే 20: అర్హత లేని ఐటీ రిఫండ్ పొందేందుకు తప్పుడు పత్రాలు సమర్పించిన సింగరేణి ఉద్యోగులు, అధికారులపై చర్యలు తీసుకోకుండా స్వచ్ఛందంగా సరిచేసుకునేందుకు ఆదాయపు పన్ను శాఖ అధికారులు అవకాశం కల్పించారని భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లేదంటే రిఫండ్ పొందిన అదనపు పన్నుపై వడ్డీని, 200 శాతం జరిమానా, ప్రాసిక్యూషన్ చేయడం, జైలు శిక్ష కూడా విధించవచ్చని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PASSPORT MISSING
I, SYEDA NOORIEN, W/o. SYED KHADER SHAREEF, Age: 51 yrs, Lost my Passport No. U401472, while travelling by Auto Rickshaw from Adalath to Subedari of Hanmakonda District. and I am unable to trace is and it is lost, If anyone see my Passport please inform R/o. H.No. 2-5-473, Subedari, Choti Masjid, Hanumakonda Dist.-506001.

LOST DOCUMENT
నా పేరు పోరండ్ల సవిత మరియు నేను ఆ రోజు 13 మే 2024, 12:15 PMన కరీమాబాద్ నుండి వరంగల్‌కు లోకల్ ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు, నేను నా ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంటు డాక్యుమెంట్ నంబర్: 3513/2014 పొగొట్టుకున్నాను. ఎవరైనా కనిపిస్తే, దయచేసి దిగువ చిరునామాకు అందజేయండి.
పోరండ్ల సవిత W/o. గణపతి
ఇ.నెం. 17-1-303, సుభాష్ విగ్రహం దగ్గర, కలీమాబాద్, వరంగల్. పిన్ కోడ్: 506002.
సెల్: 63007 83855.

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714

WANTED HOSPITAL STAFF
★డయాలసిస్ టెక్నిషియన్స్, OT– టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-00

CHANGE OF NAME
★I, the undersigned MADHUMATHI AKARAPU (New Name), previously called AKARAPU MADHUMATHY (Old Name), and residing at H.No.8-11-27, R.N.T. Road, Chowrastha Warangal Telangana State, and solemnly declare.
NTW-0384

CHANGE OF NAME
★I, SAYED ABDUL MUQEED (Old Name), R/o. H.No. 22-6-122/3, Deshaipet, Warangal, T.S.,- 506006, have Changed my name as SYED ABDUL MUQEED (New Name).
NTW-0384

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

- ప్రజల జీవన విధానాన్ని పరిశీలించండి
- భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు
- కేంద్ర ప్రభుత్వ ఏఎస్‌వోలతో సమావేశం

భూపాలపల్లి రూరల్, మే 20: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై సమగ్రమైన అవగాహన ఉండాలని భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పర్యటనకు విచ్చేసిన 27 మంది అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ప్రజల జీవన విధానాన్ని పరిశీలించి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం గణపురం మండలంలోని చెల్పూర్, రేగొండ మండలంలోని కొడవటంచ, కాటారం మండలంలోని గంగారం, మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు గ్రామాల్లో పర్యటించనున్నందున వారికి ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని ఎంపీడీవోలను ఆదేశించారు. సమావేశంలో మర్రి చెన్నారెడ్డి ఇనిస్టిట్యూట్ ట్రైనింగ్ మేనేజర్ డాక్టర్ కుమారస్వామి, సీపీవో సామ్యూల్, డీఆర్డీవో నరేశ్, ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

కాటారం : ఏఎస్‌వోలకు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

గ్రామాలకు చేరిన ఏఎస్‌వోలు

కాటారం/గణపురం : కాటారం మండలం గంగారం, గణపురం మండలం చెల్పూర్‌కు సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ సోమవారం చేరుకున్నారు. గ్రామీణ స్థాయి వాతావరణం, పరిసరాలు, ప్రజలతో మమేకమవ్వడం, వారి జీవనశైలి, స్థితిగతులు తెలుసుకోవడం, ఆర్థిక అసమానతలు తదితర అంశాలపై వీరు అధ్యయనం చేయడానికి వచ్చారు. సీజీఎల్ఈ-2023 బ్యాచ్‌కు చెందిన ఏఎస్‌వోలు గంగారంలో జరిగిన అభివృద్ధిని పరిశీలించారు. ఏఎస్‌వోలు హిమాన్షు టైలర్, నిషాన్ సింగ్, నీరజ్‌కుమార్, వివేక్‌కుమార్ చౌదరి, అరుణ్‌కుమార్, పాయల్, మేఘా భారతి, రిషిరాజ్, పూజా సింగ్, శివం కందేల్వాల్, జై ప్రకాశ్‌లకు ఎంపీడీవో భాస్కర్, అడ్డూరి బాబు, ఎంపీవో ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు హరిచంద్రారెడ్డి, ముక్కెర హేమంత్ తదితరులు స్వాగతం పలికారు.

సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

పంటలకు పరిహారం అందించాలి

సీఎంకు ఎమ్మెల్యే గండ్ర వినతిపత్రం

భూపాలపల్లి రూరల్, మే 20: అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని కోరుతూ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వినతిపత్రం అందజేశారు. మూడు రోజుల క్రితం కురిసిన అకాల వర్షం కారణంగా భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో దెబ్బతిన్న వరి పంటలకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో

ఒకరు దుర్మరణం

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

కాటారం, మే 20: మండలంలోని మేడిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో 353(సీ) జాతీ య రహదారిపై రెండు వేర్వేరుగా జరిగిన ప్రమాదాల్లో ఒకరు దుర్మరణం చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కాటారం ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీకి చెందిన సింగరేణి ఔట్ సోర్సింగ్ ఉద్యోగి శ్యాంకుమార్ (30), తన మిత్రుడు ఠాకూర్ పృథ్వీతో కలిసి బయ్యారం నుంచి వెళ్తుండగా మేడిపల్లి అటవీ ప్రాంతంలో చెట్టును వేగంగా ఢీకొట్టడంతో వెనక కూర్చున్న శ్యామ్‌కుమార్ ఎగిరి అటుగా వస్తున్న తుఫాన్ వాహనం కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. పృథ్వీ తీవ్ర గాయాలతో బయటపడగా 108 అంబులెన్సులో ఆస్పత్రికి తరలించారు. మృతుడు శ్యామ్‌కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అదే ప్రాంతంలో భూపాలపల్లి నుంచి చిన్నతూండ్లకు వెళ్తున్న వెంకటేశ్ బైక్‌ను వేగంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న కారును ఢీకొని వెనుక వస్తున్న మరో కారుకు ఢీకొట్టాడు. దీనితో రెండు కార్లలో ఎయిర్ బెలూన్లు ఓపెన్ అయ్యాయి. ఓ కారు డ్రైవర్‌కు ముందు వెళ్తున్న లారీ కనిపించక వెనుకాల నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రెండు కార్లు ధ్వంసం కాగా, అందులో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వెంకటేశ్ కు తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో వరంగల్‌కు తరలించారు.

ఆహారాన్ని పరిశీలిస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్

దాబా, హోటళ్ల తనిఖీ

మంగపేట, మే 20 : మండల కేంద్రంతో పాటు, కమలాపురంలోని దాబా, హోటళ్లలో సోమవారం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి బృందం తనిఖీలు చేసింది. హోటల్లోని వివిధ రకాల ఆహార పదార్థాలను పరిశీలించింది. అనంతరం వాటి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపారు. అదేవిధంగా దాబా, హోటళ్లకు సంబంధించిన అనుమతి పత్రాలను పరిశీలించారు. అనుమతి పత్రాలు లేని హోటళ్లకు నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల్లో అనుమతి పత్రాలు పొందాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉపాధ్యాయుడి చికిత్సకు సాయమందించాలి

ఏటూరునాగారం, మే 20: ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విధులు నిర్వర్తించేందు కు కొత్తగూడెం జిల్లాకు వెళ్లిన బూరుగుపేట పాఠశాల ఉపాధ్యాయుడు పోరిక మధు కుమా ర్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై అపస్మారక స్థితిలో ఉన్నందున ఐటీడీఏ ద్వారా ఆర్థికసాయం అందించాలని కోరుతూ టీఎస్‌టీయూఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పీవో చిత్ర మిశ్రాకు వినతిపత్రం అందించారు. ప్రస్తుతం కిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడని, మెరుగైన చికిత్స అందించేలా చూడాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జే వెంకటస్వామి, కోశాధికారి ఎం వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి కే చెంచయ్య, రాజరత్నం తదితరులు కోరారు.

గిరిజన దర్బార్‌లో వినతులు

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు పీవో చిత్రమిశ్రాకు వినతి పత్రాలు అందచేశారు. ఇందులో ఉద్యోగ అవకాశం కల్పించాలని, సబ్ సెంటర్ భవన నిర్మాణ బిల్లులు చెల్లించాలని, ట్రైకార్ రుణాలు ఇవ్వాలని పలువురు గిరిజనులు కోరారు. పంట భూములకు కరెంటు లైను ఇప్పించాలని, పదోన్నతి కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఇసుక క్వారీలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతులు అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో వసంతరావు, ఎస్‌వో రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


రేగొండ : డీలర్లకు అవగాహన కల్పిస్తున్న ఏవో

విత్తన డీలర్లకు అవగాహన సదస్సు

రేగొండ, మే 20: మండలంలోని విత్తన, పురుగు మందుల విక్రయ డీలర్లకు రైతు వేదికలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవారెడ్డి మాట్లాడుతూ ప్రతి డీలర్ స్టాకు రోజు వారీగా విక్రయ, నిల్వ రిజిస్టర్ నమోదు చేయాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ధరల పట్టిక కూడా బోర్డుపై రాయాలన్నారు. కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు వడ్లకొండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

లైసెన్సు డీలర్ల వద్దే విత్తనాలు కొనాలి

మంగపేట, వెంకటాపురం (నూగూరు) : రానున్న వానకాలం పంటల సాగు కోసం రైతులు లైసెన్సులు కలిగిన డీలర్ల వద్దనే వరి, మిర్చి విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారులు ఎన్ చేరాలు, గుంటక నర్సింహారావు సూచించారు. సోమవారం వివిధ గ్రామాల విత్తనాలు, ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు చేశారు. విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయించొద్దని హెచ్చరించారు. రైతులు తప్పక కొనుగోలు రసీదు తీసుకోవాలని వారు సూచించారు.

పంటను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు జంపన్న

ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి

ములుగురూరల్, మే20: రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు భూక్యా జంపన్న అన్నారు. సోమవారం మండలంలోని బరిగెలాని పల్లి గ్రామంలో తడిసిన వరి కల్లాలను ఆయన పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో వరి కొనుగోలు చేకపోవడవం వల్లే రైతులు అరిగోస పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

వెంకటాపూర్ : మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి (ఏవో) కళ్యాణి పరిశీలించారు. వరి ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్లను కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఏఈవో జీవన్‌రెడ్డి ఉన్నారు.

ఇసుక సొసైటీలను రద్దు చేయాలి

వాజేడు, మే20 : మండలంలోని క్వారీల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలు, టిప్పర్లతో డంపింగ్ చేస్తున్న ఇసుక సొసైటీలను రద్దు చేయాలని కోరుతూ సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం వాసు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ రాహుల్ చంద్రవర్మకు వినతి పత్రం అందజేశారు. బినామీ కాంట్రాక్టర్లు ఇసుక సొసైటీలను చేజిక్కించుకొని యంత్రాల సహాయంతో ఇసుక దందా చేస్తూ ఇక్కడ ప్రజలకు పని కల్పించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు గుగ్గిళ్ల దేవయ్య, బచ్చల కృష్ణబాబు, జెజ్జరి ఆదినారయణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

న్యాయ విజ్ఞాన సదస్సు

ములుగు రూరల్, మే20: ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆవరణలో భవన నిర్మాణ కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సులపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయం, కార్మికుల చట్టం, హక్కులు, పోక్సో చట్టాలను వివరించారు. అనంతరం చట్టాల అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీడ్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

మహదేవపూర్, మే 20: అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం అందించాలని సూపర్‌వైజర్ రమాదేవి సూచించారు. సోమవారం మండలంలోని సూరారం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లు, స్టాక్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందుతుందా? లేదా అని గర్భిణులు, బాలింతలను అడిగి తెలుసుకున్నారు.

మట్టి తరలిస్తున్న జేసీబీ సీజ్

వెంకటాపురం(నూగూరు), మే 20: మండల పరిధిలోని రాచపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసీబీని రెవెన్యూ అధికారులు సోమవారం సీజ్ చేశారు. తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. రాచపల్లి గ్రామ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా జేసీబీతో మట్టి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి పరిశీలించామన్నారు. మట్టి తవ్వుతూ జేసీబీ కనిపించడంతో సీజ్ చేసి రెవెన్యూ కార్యాలయానికి తరలించినట్లు తహసీల్దార్ తెలిపారు.

24న పాలిటెక్నిక్ ఎంట్రెన్స్

ములుగురూరల్, మే 20: ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి ఎంట్రెన్స్ పరీక్షను నిర్వహించనున్నట్లు జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బండారుపల్లి మోడల్ పాఠశాలలలో సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 675 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

బీసీఎస్‌కు దరఖాస్తులు

ఏటూరునాగారం, మే 20: ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 3, 5, 8వ తరగతుల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి జూన్ 6లోగా ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ములుగు జిల్లాకు 32, భూపాలపల్లి జిల్లాకు 18 సీట్లు కేటాయించినట్లు పీవో తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కాటారం, మే 20: బొప్పారం బీట్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం పట్టుకున్నట్లు ఎఫ్ఎస్‌వో అంజయ్య తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా ఎఫ్‌బీవో అశోక్‌తో కలిసి పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

చెత్తను తీయించండి సారూ..

- రామకృష్ణాపూర్(టీ) యువకుల వేడుకోలు

టేకుమట్ల, మే20: 'గ్రామంలో చెత్త పేరుకుపోయింది.. తీయించండి సారూ' అని రామకృష్ణాపూర్(టీ) యువకులు కోరారు. ఈ మేరకు సోమవారం బొండ్ల చిరంజీవి, ఇండ్ల రాజు, కోమాకుల చిరంజీవి మా ట్లాడుతూ చెత్తతో కంపుకొడుతోందని, రాత్రి విద్యుత్ దీపాలు వెలగడం లేదని అన్నారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోయిందని, పిచ్చి మొక్కలు మొలిచాయని, విద్యుత్ లైట్లు వెలగక రాత్రి బయటికి వెళ్లాలంటే ఏ విష పురుగు కాటేస్తుందోనని భయమేస్తుందన్నారు. దీంతో కొంత మంది పిచ్చి మొక్కలు తొలగించి రోడ్డు పక్కన పడేశారు. స్పెషల్ ఆఫీసర్ ఎవరో తమకు తెలియదని, గ్రామ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విషయం కార్యదర్శిని అడిగితే తాను ఇన్‌చార్జిగా వచ్చానని, జీపీ సిబ్బందికి 2 నెలల జీతం ఇచ్చానన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ మొత్తం జీతం ఇస్తేనే పనికి వస్తానంటున్నాడని, ప్రస్తుతం జీపీలో డబ్బులు లేవన్నారు. తాత్కాలికంగా ఒక డ్రైవర్‌ని మాట్లాడామని, రేపటి నుంచి చెత్తను తొలగిస్తామన్నారు. వీధి లైట్లకు డబ్బులు లేవని, డీజిల్‌కే తన జీతం నుంచి ఇస్తున్నానని పేర్కొన్నాడు.

గ్రామంలో పేరుకుపోయిన చెత్త

అర్జీలు స్వీకరిస్తున్న భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణిలో భూపాలపల్లి, ములుగు అదనపు కలెక్టర్లు

భూపాలపల్లి రూరల్/ములుగు, మే 20: ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, శ్రీజ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు కలెక్టరేట్లలో అన్ని శాఖల జిల్లాల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, శాఖల వారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, ఒక వేళ తిరస్కరణకు గురైతే పూర్తి వివరాలను సంబంధిత అభ్యర్థికి తెలపాలని సూచించారు. భూపాలపల్లిలో భూ సమస్యల పరిష్కారం, పెన్షన్లు, తదితర సమస్యలపై 15, ములుగులో రెవెన్యూ శాఖ 9, ఉద్యోగాలు 6, పెండింగ్ బిల్లులు 5 కలిపి మొత్తం 20 అర్జీలు వచ్చినట్లు అదనపు కలెక్టర్లు తెలిపారు. ములుగు డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్‌చంద్ర, డీడబ్ల్యూవో స్వర్ణలతలెనినా, ఎల్‌డీఎం రాజ్ కుమార్, సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాదివస్‌లో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, మే 20: ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 13 మంది నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, సత్వరమే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను